క్లుప్తంగా

పార్టీ బలోపేతంపై దృష్టి సారించండి

కాంగ్రెస్ నేతలతో మాణిక్ ఠాక్రే



మాణిక్ ఠాక్రేతో ఇబ్రహీంపట్నం నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: పార్టీ బలోపేతంపై కార్యకర్తలు, నాయకులు దృష్టిసారించాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్ ఠాక్రే సూచించారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్, దండెం రాంరెడ్డి, తాళ్లపల్లి కృష్ణ, కల్లెం జీవన్‌రెడ్డి నగరంలోని మాజీ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఠాక్రేను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ బలాబలాలపై చర్చించినట్లు నాయకులు తెలిపారు.

గ్రామాల్లో పీసీబీ ఈఈ పర్యటన



వివరాలు తెలుసుకుంటున్న ఈఈ రామప్ప సిద్ధి

కడ్తాల్: మండల కేంద్రంతో పాటు, అన్మాస్‌పల్లి, జమ్ములాబావితండా, పుల్లేరుబోడ్‌తండా, సాయిరెడ్డిగూడెంలో శనివారం కాలుష్య నియంత్రణ బోర్డు కార్యాలయ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రామప్పసిద్ధి పర్యటించారు. అన్మాస్‌పల్లి సమీపంలోని ఎక్స్‌ప్లోప్యాబ్ మెటల్ ఇండియా కంపెనీతో ఇబ్బందులు పడుతున్నామని అన్మాస్‌పల్లి పరిసర గ్రామాల, తండాల ప్రజలు ఆందోళన చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఈఈ పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అన్ని వివరాలు రికార్డు చేశామని తదుపరి చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, సర్పంచ్ శంకర్, నాయకులు కృష్ణయాదవ్, జగన్, శ్రీను, దేవ్లా, మహేశ్, రమేశ్, రాజు, నాగరాజు, సాయి, జంగమ్మ, యాదమ్మ ఉన్నారు.

ఎన్‌సీడీసీ రుణాలు మాఫీ చేయాలి

జీఎంపీఎస్ ఛైర్మన్‌కు విన్నవించిన వెల్జాల్ యాదవ సంఘం



బాలరాజ్ యాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్, తదితరులు

తలకొండపల్లి: నేషనల్ కోఆపరేటీవ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌సీడీసీ) రుణాలను మాఫీ చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాసుయాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఛైర్మన్ (జీఎంపీఎస్) దూదిమెట్ల బాలరాజ్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. శనివారం నగరంలోని ఎల్బీనగర్‌లో జీఎంపీఎస్ ఛైర్మన్ బాలరాజ్‌యాదవ్‌ను ఆయన నివాసంలో వెల్జాల్ రాధాకృష్ణ యాదవ సంఘం నాయకులతో కలిసి శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తమ సమస్యలను వివరించారు. కార్పొరేషన్ నుంచి వెల్జాల్ యాదవ సంఘం పొందిన రుణాలకు మాఫీ చేయాలని విన్నవించారు. అసలు, మిత్తి కలుపుకొని సుమారుగా రూ. కోటి ఉంటుందని, అట్టి రుణాలను మాఫీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు జంగయ్య, విష్ణువర్ధన్, మల్లేశ్, హన్మంత్, జగన్, శ్రీను, రాములు, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ నిధులతో అభివృద్ధి పనులు

జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్

కడ్తాల్: ఎమ్మెల్యే సహకారంతో జెడ్పీ నిధులు తీసుకువచ్చి గ్రామాలు, పల్లెలు, తండాల్లో అభివృద్ధి పనులు చేపడతామని జెడ్పీటీసీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. శనివారం ఆయన మండల పరిధిలోని చరికొండ గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వైకుంఠధామంలో నీటి వసతి కల్పించేదుకు రూ.1.75లక్షల జెడ్పీ నిధులతో బోర్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు, తండాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భారతమ్మ నర్సింహగౌడ్, నక్క పోతుయాదయ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ వీరయ్య,ఉప సర్పంచ్ నరేశ్, నాయకులు పాండునాయక్, సాబేర్, అంజి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం

ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి పీఆర్టీయూ టీఎస్ సభ్యులు

మంచాల: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నామని పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇబ్రహీంపట్నం, మంచాల మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అభ్యర్థిగా మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12ఏళ్లగా రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా పనిచేసి తెలంగాణ ఉద్యమ సమయంలో సమ్మెలో పాల్గొన్న ఏఒక్క ఉపాధ్యాయుడికి జీతం, సర్వీస్ కోల్పోకుండా ఉత్తర్వులు ఇప్పించామన్నారు. మహిళా ఉపాధ్యాయులకు తమ పిల్లల బాగోగులు చూసుకోవడానికి 90రోజుల చైల్డ్‌కేర్ సెలవులు ఇప్పించామన్నారు. పీఆర్‌సీ బకాయిలు చెల్లించే విధంగా ఉత్తర్వులు తెచ్చామన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మన ఊరు–మన బడి కార్యక్రమం అమలుకు కృషి చేశామని అన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే ఉద్యోగుల హెల్త్‌కార్డులు పూర్తిస్థాయిలో అమలయ్యేలా కృషి చేస్తామన్నారు. కోర్టులో పెండింగ్‌లలో ఉన్న పండిత, వ్యాయామ ఉపాధ్యాయుల అప్‌గ్రేడేషన్ ప్రక్రియను పూర్తిచేస్తామన్నారు. బదిలీలు, ప్రమోషన్లు, క్యాలెండర్ ప్రకటించేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు. ఎం.చెన్నయ్య, సంపాదకులు వెంకట్‌రెడ్డి, సంఘం జిల్లా అధ్యక్షుడు కేశవులు, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, ఇబ్రహీంపట్నం, మంచాల మండలాల అధ్యక్ష ,కార్యదర్శులు కృష్ణ, నందకుమార్, శివకుమార్, శ్రీనివాస్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు బసవేశ్వర విగ్రహావిష్కరణ

ఏర్పాట్లు పూర్తి

- హాజరు కానున్న ఎంపీలు రాములు, బీబీ పాటిల్



బసవేశ్వర విగ్రహం

కడ్తాల్: మండల కేంద్రంలో శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన, హనుమాన్ ఘడ్ ఆలయ ఆవరణలో, బసవేశ్వరుడి విగ్రహావిష్కరణకు సంబంధించి వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో విగ్రహదాత, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం మండల అధ్యక్షుడు నేతి ఈశ్వరప్ప మాట్లాడుతూ.. ఆదివారం విశ్వగురు మహాత్మా బసవేశ్వర విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు, ప్రజాప్రతినిధులు తరలిరానుండటంతో భారీ ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్, బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం రాష్ట్ర అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప వివిధ పార్టీల నాయకులు హాజరవుతారని చెప్పారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ బసవేశ్వరుడి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. లింగాయత్ సమాజం సభ్యులతో పాటు, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల నుండి భక్తులు తరలిరావాలని లింగాయత్ సమాజం సభ్యులు సర్వేశ్వర్, డాక్టర్ రమేశ్ అయ్యగార్, మల్లప్ప, శరణప్ప కోరారు.

ప్రభుత్వాల తీరుతో రైతులకు నష్టం

రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధునూదన్‌రెడ్డి



మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

యాచారం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.మధుసూదన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని గునుగల్ గ్రామంలో రైతు సంఘం మండల వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో రైతాంగాన్ని నాశనం చేసేందుకే బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను తెచ్చిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా అన్నదాతల ఆందోళనతో దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం నామమాత్రంగా కొన్ని చట్టాలు రద్దు చేసి మరెన్నో చట్టాలను అలాగే ఉంచదిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ధరణి పోర్టల్ రైతులకు గుదిబండగా మారిందన్నారు. రైతులకు పరిహారం అందజేసే విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతివృష్టి, అనావృష్టి వల్ల రైతాంగం నష్టపోయిన పరిహారం అందజేయడంలేదన్నారు. భవిష్యత్‌లో రైతుల పక్షాన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాజీలేని పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు రామకృష్ణారెడ్డి, తావునాయక్, బాషయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

గొర్లకు బదులు నగదు అందజేయండి

జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జీఎంపీఎస్ నాయకులు

కడ్తాల్: మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు గొర్లకు బదులుగా నగదు అందజేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా అధ్యక్షుడు గౌర శ్రీశైలం అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చేగూరి వెంకటేశ్, పెంటయ్యలతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొల్లకురుమల సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతీ గ్రామంలో షెడ్లు నిర్మించి రూ.30లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు క్యామ చంద్రశేఖర్, మర్ల వెంకటేశ్, మల్లేశ్, బీరప్ప, చిన్న మల్లయ్య, కొమురయ్య, ఆంజనేయులు, శ్రీశైలం, లింగం, యాదయ్య, కృష్ణయ్య, మహేశ్, శ్రీను, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

జీఎంపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఆమనగల్లు: పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో శనివారం జీఎంపీఎస్ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆమనగల్లు ఎస్ఐ సుందరయ్య, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. జీఎంపీఎస్ నాయకులు పెంటయ్య, మల్లయ్య, అంజయ్య, తిరుపతయ్య, శ్రీశైలంయాదవ్, గిరి, శ్రీను, వెంకటేశ్, మల్లేశ్, అశోక్, సురేశ్, నరేశ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

కడ్తాల్: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పంచాయతీ పాలకమండలి సహకారంతో, కామినేని హాస్పిటల్ ఎల్బీనగర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి ఎంపీటీసీ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసని సమావేశంలో వారు కామినేని ఆస్పత్రి వైద్యులను అభినందించారు. ఈ శిబిరంలో కామినేని వైద్యులు సాయికృష్ణ, అంచలిబాత్రా, దేవేందర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, వార్డు సభ్యులు భిక్షపతి, మల్లయ్య, మహేశ్, గణేశ్, ఎట్టమ్మ, వెంకటయ్యగౌడ్, నాయకులు అశోక్, రాంచందర్, చందోజీ, నాగార్జున, మల్లేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులిచ్చి ఆరోపణలా..?

కేంద్రంపై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ ధ్వజం

యాచారం: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఫార్మాసిటీ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్ విమర్శించారు. మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో శనివారం ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మాసిటీలో భూములు కోల్పోయి డబ్బులు తీసుకున్న రైతులే మళ్లీ ఫార్మాసిటీ వద్దని ఆందోళనలు, పాదయాత్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మేము ఎన్నికలప్పుడు వచ్చే టూరిస్టులం కాదు, నిత్యం ప్రజల్లో ఉండి వారి కష్టాలు తీర్చే నాయకులమన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో యాచారం మండలంలోని అన్ని గ్రామాలు ఉన్నతంగా అభివద్ధి చెందాయన్నారు. మండల కేంద్రంలో డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, పంచాయతీ భవనాలు, నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు, దళిత బంధు, రైతుబీమా, పింఛన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ఆరోపణలు చేయడం బీజేపీ, కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు.

నేటి నుంచి ప్రగతి నివేదన పాదయాత్ర..

యాచారం మండలం నందివనపర్తి గ్రామం నుంచి ఆదివారం బీఆర్ఎస్ నేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ప్రగతి నివేదన పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 10 గంటలకు నందీశ్వరాలయంలో నందీశ్వరుడికి ప్రత్యేక పూజల అనంతరం బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. 9రోజుల పాటు యాచారం మండలంలోని 18 గ్రామాల మీదుగా ప్రగతి నివేదన పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ప్రజలు ఆశీర్వదించి పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యాచారం పీఏసీఎస్ ఛైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నందివనపర్తి సర్పంచ్ ఉదయశ్రీ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాశ్ఛ భాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఆకుతోటపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులైన విద్యార్థులు

ఆమనగల్లు: ఆకుతోటపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ రజిత, ప్రిన్సిపాల్ కిషన్, ఉపాధ్యాయులు యుగంధర్‌రెడ్డి, సునీత, అనంతరెడ్డి, శ్రీధర్‌రావు, మాధవీలత, సునీత, ప్రసాద్, మోహన్‌రాజ్ విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు.

151 మందికి కంటి పరీక్షలు

ఆమనగల్లు: మండల పరిధిలోని చింతలపల్లి పంచాయితీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శనివారం 151 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పరీక్షిత్, డాక్టర్ మంజులాదేవి, సిబ్బంది తిరుపతిరెడ్డి, నవీన్, సర్పంచ్ మంజుల, స్థానిక నా యకులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్‌కు చెందిన దొడ్డి నర్సింహ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో విష య ం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదుకుంటామన్నారు. ఈ మేరకు శని వారం ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబ సభ్య లను పరామర్శించి రూ.5వేల ఆర్థికసా యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ యాదవ్, భరత్‌రెడ్డి, శివ, ప్రకాశ్, తాహేర్, చెన్నయ్య, శ్రీను, నర్సింహ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

అందుగులలో సర్పంచ్..

మాడ్గుల: మండల పరిధిలోని అందుగుల గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన బుర్రి పోచమ్మ(65) కుటుంబ సభ్యులకు సర్పంచ్ జయలక్ష్మి శనివారం రూ.3వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోచమ్మ మృతదేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట టీఆర్ఎస్ నాయకులు రాజు, తదితరులు ఉన్నారు.

నిధులు మంజూరు చేయండి



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీపీ కృపేష్

ఇబ్రహీంపట్నం రూరల్: గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి.కృపేష్ కోరారు. శనివారం పంచాయతీరాజ్ శాఖ చాంబర్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించారని సాంకేతిక అనుమతులు ఇవ్వాలని కోరారు. రూ.4.36 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. వీటితో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పూర్తి స్థాయి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ నెల 22 నుంచి ప్రారంభమయ్యే ప్రగతి నివేదన యాత్ర గురించి మంత్రికి వివరించారు. యాత్రలో పాల్గొనాలని ఆహ్వానించారు. వీరివెంట ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భరత్‌రెడ్డి తదితరలున్నారు.

పార్కు స్థలాలు అన్యాక్రాంతం

కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు

హయత్‌నగర్: వెంచర్‌లలోని పార్కు స్థలాలను కాపాడాలని తొర్రూరు గ్రామానికి చెందిన బచ్చిగళ్ల మంగమ్మ శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్‌లో గ్రామంలోని పాత లేఅవుట్‌లను మార్చి అందులో ఉన్న పార్కు స్థలాలను ప్లాట్లుగా చూపించి కొందరు అక్రమదారులు సొమ్ము చేసుకుంటున్నారని ఆమె ఆరోపించారు. ఇందుకు గ్రామంలోని రాజకీయనేతల హస్తం ఉందని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే

కడ్తాల్: ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని కరాటే మాస్టర్ సతీశ్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 6నుంచి 10వ తరగతి చదివే బాలికలకు ఉచిత కరాటే శిక్షణ తరగతులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాస్టర్ సతీశ్ మాట్లాడుతూ.. సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలంటే బాలికలు కరాటే తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ అనిత, కోచ్ మహేశ్ తదితరులు ఉన్నారు.

ఓటమి.. గెలుపునకు నాంది



క్రికెట్ పోటీల్లో విన్నర్, రన్నరప్ జట్లతో వరప్రసాద్ రెడ్డి, సర్పంచ్ రాములు తదితరులు

కడ్తాల్: ఓటమి గెలుపునకు నాంది అని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోవిందాయిపల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రదానోత్సవంలో ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి గెలుపొందిన గోవిందాయిపల్లిజట్టుకు రూ.20వేల నగదు, షీల్డ్, రన్నరప్ గోవిందాయిపల్లి–2 జట్టుకు రూ.10వేల నగదు, షీల్డ్ అందజేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములునాయక్, మాజీ సర్పంచ్ శ్రీరాములు, సురేశ్‌నాయక్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

ఆమనగల్లు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ క్రీడాపోటీలను శనివారం ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అనసూయ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థిని చదువుకు చేయూత



చెక్కు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

తలకొండపల్లి: మండల పరిధిలోని తుమ్మలకుంట తండాకు చెందిన గిరిజన విద్యార్థిని ముడావత్ శైలు మలక్‌పేట్ కళాంజలి నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. కళాశాల ఫీజు చెల్లించేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతుండంతో ఆమెకు ఉప్పల ఛారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. ఆమె చదువకు అయ్యే ఖర్చంతా ట్రస్టు నుంచి అందిస్తామన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని ఎస్వీ కన్‌స్ట్రక్షన్ కార్యాలయంలో విద్యార్థినికి రూ.15వేల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తిర్మణీ నిర్మలాశ్రీశైలంగౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ దేవులా నాయక్, సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, శ్రీశైలంగౌడ్, పాండు నాయక్, రూప్లా, జుమ, తదితరులు పాల్గొన్నారు.